# నువ్వు నేర్పిన పాఠం!!

రచన :
= శ్రీ. ఏ. వి. కె. శర్మ, బి.ఎస్.సి. =

లక్ష్మీ!

ఈ రోజు ఎందుకో నా మనసు విప్పి నీ ముందు పెట్టాలనిపిస్తోంది. నీమీద కలిగిన చెడుతలపుల్నీ, దురూహల్నీ వొప్పుకోవాలనిపిస్తోంది. ఇంత మనోధైర్యం. చిత్తశుద్ధి ఎలా వొచ్చాయో! నాకే ఆశ్చర్యంగావుంది. నిజం చెప్పాలని ఎంత ఉబలాట పడ్డానో, చెప్పాలనేసరికి అంత చెరుగ్గా వుంది. ఏంచెయ్యను? ఇది నా బలహీనత.

అసలు చిన్నప్పుడు మొదటిసారిగా నిన్ను చూసినప్పుడే, ఏదో తెలియని అనుభూతి కలిగింది నాలో. ఏ పూర్వ వ్యక్తినో చూసినట్టుగా, జన్మంతా తల్లకిందులా తపస్సుచేసినా దొరకని వరం, లభించినట్టుగా అనిపించింది. ఆ భావాన్ని మాటల్లో పెట్టలేను. మూగ భాషలోనే నా ఆనందం అంతా కన్పిస్తుంది.

నువ్వొక క్షణం కన్పించకపోతే, ప్రపంచమే మారినట్టుగా అంతా చీకటిగా వుండేది. కలిసి మెలిసి మనం తిరిగినరోజులు క్షణాల్లా తిరిగిపోయాయి. ఈరోజెందుకో అవన్నీ కళ్ళ ముందు గిరున తిరుగుతున్నాయి.

గుర్తుందా? ఓ మండు వేసవినాడు మనిద్దరం మామిడితోటలోకి వెళ్ళాం. ఎండ మాడ్చేస్తోంటే, చల్లని చెట్లనీడలో కూర్చుని, మామిడికాయలు తిన్నాం. అంతలో, చిటారు కొమ్మన ఎర్రగా మెరుస్తోన్న, మామిడిపండు కొయ్యాలన్నావ్. అంతమీదికి వెళ్తే పడిపోతానని నేను వొప్పుకోలేదు. అప్పుడు, ఏమన్నావ్? 'బావా! ఇంత చిన్నకోరిక తీర్చలేకపోతే, రేప్పొద్దున్న పెళ్ళిచేసుకున్నాక నాముచ్చట్లు ఎలా తీరుస్తావ్?' అని, నాలిక కరచుకున్నావ్. అంతవరకూ – పెద్దవాళ్ళనే మాటనే నువ్వనేసరికి ఒక్కసారిగా నాగుండె జలదరించింది. మంచి చలికాలంలో, చల్లటి నీళ్ళున్న చెరువులో నిల్చున్నట్టుగా అయింది. 'ఏదీ! మరొక్కసారి ఆ మాట అను.' అని నేనంటే, 'ఛో! బావా! నువ్వెప్పుడూ, ఇంతే! చేతనయితే మామిడిపండుకోసి పట్రా! అంటాను మళ్ళీ అంటాను. అన్నావు' సరే అని చొక్కావిప్పి, నేను చెట్టుమీదికి ఎగబ్రాకాను. మీదకి వెళ్తోంటే, నువ్వు భయపడి, 'పోనీ! వద్దులే, బావా! దిగిపో' అన్నావ్. కాని నేను వినకుండా, చిటారుకొమ్మ ఎక్కి కిందికిచూచాను. అమీద నుంచిచూస్తే, చాలా చిన్నదానివిలా, కన్పించావు. నన్ను అంతఎత్తున చూడగానే, కళ్ళు రెండూ గట్టిగా మూసుకున్నావ్.

ఎంత ప్రయత్నించినా, ఆ మామిడిపండు అందినట్లే,అంది మళ్ళా చేతిలోంచి జారిపోయేది నీలాగే! చివరకి తెగించి, ఆ పండున్న కొమ్మ

పట్టుకోవడంకోసం గెంతాను. కొమ్మూ, పండూ, చేతికందినా దుబ్బున్న నేలమీద పడ్డాను ఆ తెగింపు జీవితంలో వుండివుంటే, ఈనాడు నువ్వు మరొకరి భార్యగా వుండేదానివా? కాలుచెక్కుకుపోయి, రక్తం కారుతోంటే. 'దెబ్బతలిగిందా! బావా!' అని, ఉమ్మిరాసి, వోణీ చించి కట్టుకట్టావు. కాని, నా హృదయానికి దెబ్బతగిలి, రక్తం కన్నీళ్ళ రూపంలో కారుతోంటే, కనీసం సానుభూతేనా చూపకుండా వూరుకున్నావ్. ఎంతయినా స్త్రీవికదూ!

ఆరోజు, ఇంటికెళ్ళాక అత్తయ్య వోణీ ఎందుకు చిరిగిందని. గట్టిగా అడిగేసరికి ముళ్ళ కంప తగిలి చిరిగిందన్నావు.

వర్షాకాలంలో, పంటచేను ప్రక్కనుండే గట్టులమీద కాలు, జర్రున జారుతోంటే, పందేలు వేసుకుని పరిగెత్తేవాళ్ళం. నేను నేర్పుగా, నిన్ను వోడించి ముందు పరిగెడితే. ఆయాసంతో, 'ఆగు బావా? నువ్వు మొగాడివి కనుక, ముందు పరిగెడుతున్నావ్. నేను వెనక బడిపోతున్నాను. మళ్ళా పందెం వెయ్యి. ఈసారి గెలుస్తాను' అనేదానివి రొప్పుతూ. కానీ, ఎన్నిసార్లు పరిగెత్తినా, నేనే గెల్చేవాడిని. ఈనాడు, నువ్వు అన్నమాటల్లో సత్యం బోధ పడుతోంది జీవితపు పరుగు పందెంలో, నువ్వేమో, నన్ను మెడ్డించి, గమ్యస్థానంవేపు శరవేగంతో పోతున్నావు. నేనేమో తాబేలు లాగ మెల్లిగా వస్తున్నాను.

ఒకయింటిలో, ఒక పెంపకంకింద పెరిగాం ఇద్దరమూ! అయినా, నీమీద నాకేదో, ప్రత్యేక అధికారమున్నట్టుగా, భావించుకొనే వాడిని. ఆటలతో, పాటలతో కాలం గడిపాం.

పై చదువులకోసం, వైజాగ్ వెళ్ళిన నాడు, నిన్నొదిలి వెళ్తున్నానని బిక్క మొహం పెట్టుకుని, నిల్చున్నావు. నిన్ను వూరడించేసరికి, తలప్రాణం తోకకి వచ్చింది. అలాగే, దిగులుతో విచారంగా రైలెక్కాను.

అక్కడ, నీమీద ధ్యాసతో సరిగ్గా చదవలేకపోయాను. ఎందుకీచదువు? దీనివల్ల లాభం ఏమిటి? నా లక్ష్మికి దూరంగా వుండి ఎందుకు చదవాలి? అనుకున్నాను. నువ్వు ఎన్ని ఆశలు చూపించినా చదవలేక పోయాను. ఫలితంగా, పరీక్ష పోగొట్టుకుని. భవిష్యత్తు నాశనంచేసుకుని వూరికి వచ్చాను. అనాడు రోజంతా నువ్వు మాట్లాడక పోవడంచూసి, ఎందులోఏనా దూకి చద్దామనుకున్నాను. ఇంట్లో అంతా నన్ను హీనంగా చూచేసరికి, భరించలేక ట్రెయినెక్కాను.

అలా వెళ్ళి ఎన్నిరోజులు, ఎన్ని వూళ్ళు తిరిగానో లెఖ్ఖలేదు. నీమీద భ్రమకలిగి, కోరికను ఆపుకోలేక తిరిగివచ్చేసరికి, అంతా శూన్యమైపోయింది. ఎవరికోసం నా చదువు నాశనంచేసుకున్నానో, ఎవరిమీద నా ఆశలు పెంచుకున్నానో, ఆ వ్యక్తి మరొకరి సొత్తయిపోయిందని తెలిసి గుండెలు పగిలేలా ఏడ్చాను. మనం కలిసి తిరిగిన ప్రదేశాలన్నీ, నన్ను చూసి నవ్వాయి! దీనికంతకీ మూలకారణం మామయ్య అని తెల్సు. నేను వట్టి

Telegram : "LITHOGRAPH" Telepone : 58 & 75

**THE NATIONAL LITHO PRESS**

(Estd. 1933)

RAILWAY FEEDER ROAD, Post Box No. 30 (SIVAKASI, S.I.)

దక్షిణ భారతంలో ఖ్యాతిగాంచిన ముద్రణాలయం !!

**ది నేషనల్ లితో ప్రెస్ – శివకాశి.**

నిపుణులైన పనివారలచే, మా ప్రెస్‌లో అందమైన విధంగా అగ్గిపెట్టె, బీడి, మిల్, సోప్ ఫైర్ వర్క్స్, బట్టలు, కాఫీ, టీ, మిఠాయి, సోడా, మొదలయినవాటికి కావలసిన లేబిల్సు, మరియు పెట్టెలు, లితోలోను, ఆఫ్‌సెట్‌లోను అచ్చువేసి ఇవ్వబడును. చిత్రాలుగల కాలెండర్లు "ఫోటో ప్రాసెస్" మూలంగాను ఆఫ్‌సెట్ పద్ధతిలోను తయారుచేసి ఇవ్వగలము.

ఆకర్షణీయమైన పలురంగులలో, పువ్వుల బార్డర్లలో రకరకాల వివాహమహోత్సవాహ్వాన పత్రికలు రెడీమేడ్‌గా మావద్ద నున్నవి.

ముద్రణాలయములకు కావలసిన లితో, ఆఫ్‌సెట్ ఇంకులకు:—

**గిరిశెన్ ప్రింటింగ్ ఇంక్ ఫ్యాక్టరీ - శివకాశి,**

వారికి వ్రాయండి.

అప్రయోజకుడిననీ, పరిస్థితులకి భయపడి దూరంగా పారిపోయిన పిరికివాడిననీ భావించాడు. నిజం అంతేనేమో! అందుకే నీకు వేరే సంబంధం చూసాడు.

నాకు నీమీద కోపంవచ్చింది నాకోసం వేచివుండలేదని. ఆరోజుల్లో నిన్నొక స్వార్థపరురాలిలాగా, కపట వర్తినిగా, భావించాను. అందుకే నాకు లేఖలు రాయలేదు. నువ్వు పుట్టింటికి వచ్చినవుడల్లా, ఏదోపని కల్పించుకుని, మరోవూరికి పోయేవాడిని. నీమీద రోజు రోజుకీ తెలియని కక్ష పెరిగింది. నీ మీద చాలా నిందలు మోపటానికీ, నువ్వు వెక్కి వెక్కి ఏడుస్తుంటే చూసి ఆనందించటానికే నిశ్చయించుకున్నాను.

ఏదో జరిగిపోయింది. నువ్వు గతాన్ని మరిచి పోయావు. మొదట్లో నాకెంతో కోపం వచ్చింది. స్త్రీవి! ఊసరవెల్లిలా, రంగులు మార్చావనుకున్నాను. అప్పుడు నీ మీద ఎంతకోపమనుకున్నావు? నువ్వు ఎదురుగా వుంటే ఏంచేసేవాడినో! అనుక్షణం నిన్ను గుర్తుచేసుకుంటూ, ఎంత పిచ్చిగా ప్రవర్తించాను.

ఆ రేళ్ళు నీమీద చింతతో గడిపాను ఒంటరితనం దిగులూ మధ్య. నీకు నన్ను మోసంచేసావనిపించింది. నీ మీద ఏర్పడిన కసి, నీచమైన అభిప్రాయాలూ అప్పుడే ఆరంభించాయి. ఆ అభిప్రాయాలు మొన్నటిదాకా, అంటే నిన్ను చూసిందాకా అలాగే కరడగట్టిపోయాయి. కాని! మొన్న ఎందుకు వచ్చానో, రావాలనుకోకుండానే వొచ్చాను,

మీయింటికి. తలుపుతోయ్యగానే మీ పాప కన్పించింది. నుదటిమీద పడుతోన్న జుత్తూ, మొహం అంతా పులుముకున్న కాటుకతో, చప్పట్లు కొడుతూ గెంతింది. కాస్సేపు నిదానించి చూసాను, అచ్చుగుద్దినట్టుగా నీపోలికే! కాళ్ళకు చుట్టుకుంది. ఇటూ అటూ వూగసాగింది. ఫాంటు నలిగిపోతుందనో లేక అభిమానంవల్లో, గభాల్ని ఎత్తుకున్నాను. బుగ్గల మీద ముద్దు పెట్టుకొన్నాను. పాపఉత్సాహంతో చప్పట్లు కొట్టసాగింది. లోపలకి అడుగుపెట్టగానే, 'అతను' వచ్చారు. ఎందుకో 'అతని' మొహం చూడ్డానికి ధైర్యం చాల్లేదు. నీభర్తగా గుర్తించటంవల్లనేమో? తలవంచుకుని, జవాబులిచ్చాను. ఇంతలో నిన్ను కేక వేసారు.

నా పేరు వినగానే గబగబా వచ్చావు; నా చెమట పట్టిన నుదురుమీద పడిన, రేగిన జుత్తుని మసిచేతులో తప్పిస్తూ.

ఎలాచూశావు...! నిజం చెప్పుతున్నాను నమ్ము. ఆక్షణాన్నే నీమీద గౌరవభావం కలిగింది గృహిణిగా, మాతృమూర్తిగా. పరిపూర్ణస్త్రీగా కన్పించావు. ఏహ్యభావాలన్ని ఏమయిపోయాయో! పుట్టింటి బంధువులు రాగానే ఆడపిల్లలు ఎంత ఆనందం పడతారో ఆరోజు తెల్సింది మొదటి సారిగా! నీకళ్ళల్లో వెలుగు, మాటల్లో స్వచ్ఛత అమాయికత్వం నన్ను కదిలించివేసాయి. ఎంత బెదురుగా చూసావు, నేనేమేనా అనేస్తానేమోనని. నా గొంతులోని ఆప్యాయతకు ఆశ్చర్యపోయావు కదూ? ఇంత అభిమానమా అని.

ఎంత సంతోషపడ్డావు నన్ను చూసి. నీ చేత్తో ఇచ్చిన మైసూర్‌పాకు ముక్కలు తిన్నాను, అద్భుతంగా వున్నాయి. పాపకి ముక్క అందించాను. పాప ఎలా తింది...! ఇల్లంతా గురడజల్లుతూ. పిల్లకేమీ తేకుండా వుత్తిచేతుల్తో వచ్చినందుకు విచారించాను.

తర్వాత భోంచెయ్యమని నువ్వు బలవంత చేసినప్పుడు ఎంతో సంతోషం పొందాను. ఆరేళ్ళ తర్వాత కడుపునిండా భోంచేశాను నీ వడ్డనలో!

ఆ మధ్యాహ్నం ఏదో కథల పుస్తకం చదివాను. మనగూర్చి రాసినట్టుంది. కానీ అందులో ప్రేమించిన వ్యక్తి ప్రియురాలిని కష్టాలపాలు చేస్తాడు. నిజం చెప్పాలంటే నేనూ నిన్ను బాధిద్దామనే వుద్దేశంతో వచ్చాను.

'అతను' ఆఫీసు కెళ్ళాక, నువ్వు విషయాలన్నీ వివరించి చెప్పావు. ప్రేమఅంటే ఏమిటో దాని విలువఎంతో చక్కగా వివరించి చెప్పావు. నా భార్యవయితే యివన్నీ వొచ్చేవా? ఇంత చిన్నవయస్సులో ఎన్నివిషయాలు తెలుసుకున్నావు? ఆడవాళ్ళు వున్నట్టుండి పెరుగుతారంటారు. నిజమే?

నీమీద ప్రేమతో మమతతో ద్వేషంతో వున్న నాకు కనువిప్పు కలిగించావు. నిన్ను పతనంలోకి లాగడం చాలా సులువనుకున్నాను. కానీ నువ్వు వూహాకందనంతగా పెరిగావు. ఎన్ని ఆలోచనలు చేదునోటికి రుచించకపోయినా కంటికి రుచించేస్తుంది. నువ్వు చెప్పిన మాటలు ఎంతో విలువయిన'. పచ్చని నీకాపురం మూడు పువ్వులు ఆరుకాయలుగా వుండాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. నిన్ను నిజంగా ప్రేమిస్తున్నాను. నీ మేలుకోరుతున్నాను, ఈనాడు ఏ కల్మషభావాలూ లేకుండా నీ పేరు మననం చేసుకోగలుగుతున్నాను. ఇంక రాయబుద్ధవడం లేదు.